టీడీపీలోనే యాదవులకు సముచిత స్థానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో యాద వులకు సముచిత స్థానం కల్పించామని కల్మషం లేని యాదవులకు కడప నగరంలో అండగా ఉంటి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామని ఆ పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్చార్జి మాధవి స్పష్టం చేశారు.ఆదివారం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో కడప యాదవుల ఆత్మీయ సమ్మేళనం తెదేపా యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టిబోయిన సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీనివాసరెడ్డి, మాధవి లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ మంజూరు చేసినా నయా పైసా కూడా నిధులు కేటాయించక పోవడంతో యాదవులు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచారన్నా రు. బీసీలకు నిత్యం అండగా ఉండి వారి సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ తెలుగుదేశమేనన్నారు. ఆదరణ పథకం పేరుతో చేతివృత్తులను ఆదుకున్నట్లు గుర్తు చేశారు. తాము గెలిచిన వెంటనే ముందుగా యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే పుటంపల్లెలో యాదవులకు కేటాయించిన స్థలంలో ప్రభుత్వ సహకారంతో అన్ని వసతులు కల్పించి నావంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. వైకాపా పాలనలో బీసీలకు పదవులు ఇచ్చినా కేవలం కుర్చీ కూడా లేకుండా చేశారన్నారు. దేశంలోనే అత్యధిక జనాభా ఉన్న యాదవులు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని వారి నమ్మకాన్ని అటు తెదేపా ఇటు చంద్రబాబు నాయుడు, తాము విస్మరించమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ యాదవ్, శ్రీనివాసమూర్తి యాదవ్, చిన్నమల్లయ్య, చలమయ్యయాదవ్, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, రెడ్డెయ్య, పార్వతి, సుధాకరాదవ్, చిన్నసుబ్బయ్యయాదవ్, తదితర యాదవ కులసంఘీయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కోనేటి ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బిజెపి టెక్నికల్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోనేటి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని డిసిసి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ సమక్షంలో, కోడూరు నియోజవర్గం కాంగ్రెస్ మహిళా నాయకురాలు గోసాలదేవి, పిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య ఆధ్వర్యంలో పార్టీ మూడు రంగుల కండువా కప్పుకున్నారు. పుల్లంపేట మండలం, అనంత పల్లెకు చెందిన ప్రతాపరెడ్డి ఉమ్మడి కడప జిల్లాలో బిజెపిలో ముఖ్య నాయకుడిగా ఉంటూ పుల్లంపేట పరిధిలోని గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో చక్రం తిప్పిన నాయకుడుగా ప్రసిద్ధి. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మతతత్వ పార్టీలో కుల,మత రాజకీయాలు చేయలేక, అన్ని కులాలు, అన్ని మతాలకు, ప్రాంతాలకు కలుపుకుపోయే ఏకైక పార్టీ కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రసంగాలపట్ల ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీ లో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెన్న కృష్ణ, ఖాదర్, రమణ, నూరుల్లా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని 15వ వార్డు ఎర్రగుడిపల్లి ప్రాంతంలో నిర్మాణదశలో ఉన్న అభివృద్ధి పనులను ఆదివారం వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి యూజీడీ పనులను ఎవరికి ఇబ్బందులు కలుగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పురుషోత్తమదేవియన్, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి, డీఈ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : దేశంలోగర్వించదగ్గ గొప్ప చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటి యుసి అనిఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొ న్నారు. వారు పోరుమామిళ్ళలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్ట మొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్యరాజధాని ముంబాయి నగరంలో పురుడుపోసు కున్నదన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో కార్మి కుల రక్త తర్పణం నుండి ఏఐటీయూసీ ఆవిర్భవించింద న్నారు. అక్టోబర్ 31న ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఆటో, హమాలి, ఆశ, అంగన్వాడి, పంచాయతీ, మిడ్ డే మీల్స్, గ్రీన్ అంబాసిడర్, సివిల్ సప్లయర్ హమాలి, తది తర రంగాల కార్మికులందరూ సిద్ధం కావాలి పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, పేరయ్య, కేశవులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని మెడికల్ రిప్రజెంటేటివ్ మృతి



విశాలాంధ్ర -మదనపల్లి: మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తున్న ఓ వ్యక్తి మదనపల్లిలో ఆదివారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందాడు. ఈ విషాదకర ఘటనపై మృతుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మదనపల్లి పట్టణం పోస్టల్ అండ్ టెలికం కాలనీలో కాపురం ఉంటున్న కదిరెప్ప కొడుకు ఎం శ్యామ్ 46 మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తూ భార్య విమల కుమార్తెను పోషించుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఏం జరిగిందో ఏమో భార్య విమల స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్స్ డ్యూటీకి వెళ్లడంతో ఇంటిపట్టునే ఉన్న శ్యామ్ ఆదివారం రాత్రి ఇంట్లో ఉన్న మోల్డింగ్ కమిటీ ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుమార్తె గమనించి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి ఉరి నుంచి తప్పించి బాధితుల్ని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించే లోపే శ్యామ్ కన్నుమూశాడు. శ్యామ్ మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు బంధువులు జిల్లా ఆస్పత్రికి చేరుకుని కన్నీరు నీరుగా విలపించారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఘటనపై ఒకటవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన పుట్టా

విశాలాంధ్ర మైదుకూరు : నిజం గెలవాలి అనే నినాదం తో బాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా పార్టీ కేంద్ర కార్యాలయ పిలుపు మేరకు మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి అని నినదించారు. ఈ కార్యక్రమంలో చాపాడు మండల టిడిపి అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి,మఠం మండలం టిడిపి అధ్యక్షులు చెన్నుపల్లే సుబ్బారెడ్డి,మిల్లు శీను, నారపురెడ్డి,సుదర్శన్,సుధాకర్,మోహన్,కిరణ్ తెదేపా నేతలు పాల్గొన్నారు.

అధికారుల ఏకపక్ష చర్యలతో కడపలో ఉద్రిక్తత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కేంద్రమైన కడప నగరంలోని స్థానిక యాకూబ్ సాహెబ్ మసీదు కాంప్లెక్స్, స్మశాన వాటికలో 12 అడుగుల మేర స్థలాన్ని తొలగించడానికి జిల్లా యంత్రాంగం, కడప కార్పొరేషన్ అధికారులు తీసుకున్న ఏకపక్షమైన చర్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యాయని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ విమర్శించారు. చర్చల పేరుతో అఖిలపక్ష కమిటీ నేతలు, యాకూబ్ సాహెబ్ మసీదు కమిటీ ప్రతినిధులన కు హామీ ఇచ్చి, మరోవైపు ఏకపక్షంగా కార్పొరేషన్ అధికారులు రోడ్డు విస్తరణ, అభివృద్ధి పేరుతో మసీదు స్మశాన వాటికను తొలగించడానికి చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముస్లిం మనోభావాలు, ఇస్లాం మత సంప్రదాయాలు వంటి సున్నిత వ్యవహారాలను పరిష్క రించడంలో శాంతి భద్రతల కు విఘాతం కలిగించే స్థాయికి తీసుకురావడం దారుణం అన్నారు. శుక్రవారం రాత్రి కేవలం అధికారుల ఏకపక్ష చర్యలపై ప్రశ్నించిన కొందరు అఖిలపక్ష నేతలను అక్రమంగా అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం ఎంతవరకు నబబని ప్రశ్నించారు. హైకోర్టులో కేసులు ఉన్నప్పటికీ అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఫలితంగా కడప నగరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, దీనికి అధికారులు పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమస్యను శాంతియుతంగా, సామ రస్యంగా పరిష్కరించుకుందామని కార్పొరేషన్ అధికారులు మొదటి స్థాయిలో జరిగిన చర్చలలో హామీ ఇచ్చారన్నారు. రెండో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చర్చించి పరిష్కారం చేద్దామని హామీ ఇచ్చారన్నారు. అధికారులు దీనికి విరుద్ధంగా, అకస్మాత్తుగా మసీదు స్మశాన వాటిక, షాపింగ్ కాంప్లెక్స్ లను తొలగించడానికి వందల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి ఉద్రిక్త పరిస్థితులు కల్పించడం సబబు కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ హైకోర్టులో కేసులు నడుస్తున్నందున అధికారులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష ప్రతినిధి వహిస్తున్న జిల్లా కేంద్రం కడపలో ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం జరగడం దారుణమన్నారు. ముస్లింల పట్ల ఇద్దరు నేతలు కపట ప్రేమను నటిస్తున్నారని దీని ద్వారా అర్థమవుతుందని విమర్శించారు.

'మానవత' వైద్య శిబిరం విజయవంతం

- సీఐ ఈశ్వరయ్యకు ఘనసన్మానం
-ఇరువురికి రూ.20వేలు ఆర్థికసాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి వలసపల్లె రస్తాలోని గౌతమ్ హైస్కూలు ప్రాంగణంలో ఆదివారం మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. సుమారు 200 మంది వైద్యసేవలు పొందడం గమనార్హం. తొలుత కార్యక్రమాన్ని ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య ప్రారంభించారు. శిబిరంలో ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ వైద్యులు ఎం.పవన్‌కుమార్ రెడ్డి, ఎం.అక్షత్ పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా షుగర్, ఎముకల సాంద్రత పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం సీఐ ఈశ్వరయ్యను మానవత సభ్యులు దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం పురపాలికకు చెందిన ఉప్పు పద్మావతికి రూ.15వేలు, సిగులరేవు లక్ష్మణుడుకు రూ.5వేలు మానవత సంస్థ పక్షాన అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రఘు రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లూరు గంగాధర్‌రెడ్డి, స్థానిక అధ్యక్షులు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, ప్రతినిధులు ఎర్రి రాజారెడ్డి, ఆర్.రాజవర్ధన్‌రెడ్డి, వై.సాంబశివారెడ్డి, విజయ్, కానాల రామసుబ్బారెడ్డి, లేబాకు సుబ్బరాయుడు, బాబుల్‌రెడ్డి, రామగోవిందు రెడ్డి, ఉపాధ్యాయులు రంగయ్య, నాగేశ్వరరావు, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆదివారం ప్రీతమ్ రెసిడెన్సీలో రాయచోటి పట్టణం పాత రాయచోటికి చెందిన మధుసూధన్ కుమార్తె వన్షిక హాఫ్ సారీ కార్యక్రమంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు కార్యకర్తలు ఉన్నారు.

సర్వేయరుపై దాడికి యత్నించిన వైసిపి నాయకులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర -మదనపల్లె : పీలేరు తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ రెడ్డెప్పపై దాడికి యత్నించిన అధికార వైఎస్ఆర్సిపి నాయకులను అరెస్టు చేయాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోర్టు వివాదంలో ఉండే భూమికి తాను ఎంజాయ్ మెంట్ సర్టిఫికేట్ ఇవ్వడం కుదరదన్న సర్వేయర్ రెడ్డప్పపై వైసిపి నేతలు అనిల్ రెడ్డి,సునీల్ రెడ్డిలు దుర్భాషలాడుతూ దాడి ప్రయత్నించారు.సర్టిఫికెట్ ఇవ్వకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించి అసభ్య పదజాలంతో దూషించడం బాధాకరమన్నారు.వైకాపా పాలనలో అధికారులకే రక్షణ కరువైందన్నారు. నిజాయితీగా పని చేయడమే అధికారులు తప్పా అని ఆయన ప్రశ్నించారు. అధికారులు,ప్రతిపక్ష నాయకులకే రక్షణలేని ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై సర్వేయర్ రెడ్డెప్ప స్థానిక పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సర్వేయ రుపై దాడి చేసిన వైసిపి నాయకులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-సిద్దవటం : బెటాలియన్ నందు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు గౌరవనీయులైన 11వ బెటాలియన్ కమాండెంట్ యెన్. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బెటాలియన్ నందు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్టాస్ సిద్ధవటం అయినటువంటి శ్రీనివాస్ కళ్యాణ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి "పోలీసులు యొక్క నిస్వార్థ సేవలు మరియు వారి యొక్క త్యాగాల" అనే అంశం పై ప్రసగించడమైనది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్, కె. ప్రభు కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ వి కేశవ రెడ్డి ,డి.ఎస్.పి./ అసిస్టెంట్ కమాండెంట్ కే వెంకట రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ విజయ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

సామాజిక బస్సు యాత్ర విజయవంతం: ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సామాజిక సాధికారిక బస్సుయాత్ర ప్రొద్దుటూరులో విజయవంతం అయ్యిందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాలలో సమానమైన హోదా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహించడం ఆయా వర్గాలు ఈ బస్సుయాత్ర కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని మద్దతు తెలపడం చూస్తుంటే ఆయా వర్గాలకు ఈ ప్రభుత్వం ద్వారా జరిగిన మేలు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలకు ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం, నాడు-నేడు పథకం ద్వారా విద్యాలయాలను దేవాలయాలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. అన్ని వర్గాలకు పెద్దపీట వేసి సమాన న్యాయం కల్పించిన ఘనత వైకాపా ప్రభుత్వందే అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, జడ్పీ వైస్‌చైర్మెన్ శారద, కౌన్సిలర్లు మన్నేసత్యం, జయమ్మ, సరోజమ్మ, సోములవారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. హింసలేని ఆదర్శవంతమైన రాజకీయాలు చేయాలి-ప్రొద్దుటూరులో హింసలేని, ఆదర్శవంతమైన రాజకీయాలు చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పత్రికల వారితో మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను గౌరవించాలని, వైఎస్సార్‌కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక బస్సుయాత్ర చేపడ్తుంటే టీడీపీలో చంద్రబాబు మొదలు ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి దళితులు ఎప్పుడు తమ కాళ్లదగ్గర ఉండాలన్న ఆశయంతో వైసీపీలో ఉన్న దళితులు రాజకీయంగా, సామాజికంగా ఎదగరాదన్న దురుద్దేశంతో వైసీపీలోని దళిత యువకుడైన బెనర్జీపై ప్రవీణ్ అనుచరులైన భరత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి కత్తులపై దాడి చేయడం నీచమైన చర్య అన్నారు. బస్సుయాత్రను శవయాత్ర చేయాలన్న దురుద్దేశంతో టీడీపీ కార్యాలయం నుండి బెనర్జీ వస్తున్న ద్విచక్ర వాహణాన్ని వెంటపడి గాంధీరోడ్డులోని మడూరు కాలువ వద్ద భరత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలు కత్తులతో దాడి చేయడం ప్రొద్దుటూరులో శాంతిభద్రతలు విఘాతం కల్గించడమేఅన్నారు. బెనర్జీపై దాడి చేసిన వారిని పోలీసులు చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ భవనం స్థలం కేటాయింపులో అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు మండల మాలమహనాడు కార్యాలయంలో మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరి మడుగు సుభాష్,మాలమహనాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున మాట్లాడుతూ మాల మహనాడు ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా పీలేరు పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని పలుమార్లు జిల్లా, మండల స్థాయి రెవెన్యూశాఖ అధికారులకు ఎన్నో వినతిపత్రాలు సమర్పించినా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందాన స్థలం కేటాయింపులో వారి నిర్లక్ష్యం కోటిచ్చినట్టు కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు గడచిన ఎనిమిది నెలల కాలంలో ఒక జిల్లా ఉన్నతస్థాయి అధికారికి అంబేద్కర్ భవన్ కొరకు స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రాన్ని సమర్పిస్తే ఏమి ఎస్సీలకు భూములు లేవా మీ భూములు అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయిం చండని అవహేళనగా మాట్లాడుతూ కించపరిచారని అసహనం వ్యక్తం చేశారు పీలేరు మండలపరిధిలో దొడ్డిపల్లి, ఎర్రగుంటపల్లి, గూడరేవుపల్లి,బొడుమల్లువారిపల్లి,రేగల్లు, అగ్రహారం, ఇలా వివిధ గ్రామ పంచాయితీలలో అగ్రవర్ణ దోపిడికులాల భూకబ్జా దారులు వేల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించి అన్యాక్రాంతం చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూశాఖ అధికారుల తీరును దుయ్యబట్టారు అగ్రవర్ణ దోపిడికులాల భూకబ్జాదారులకు తమదైన శైలిలో వారికి వత్తాసుపలుకుతూ ప్రభుత్వ భూములను మరియు,ఎస్సీ,ఎస్టీ,భూములను,ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు అంబేద్కర్ భవన్ నిర్మాణానికి ఒక్క సెంటు భూమి లేదు కాని అగ్రవర్ణ దోపిడికులాలు చెరువులు, గుట్టలు,స్మశానలు,కబ్జాలు చేయడానికి ప్రభుత్వ భూములు ఉన్నాయని కబ్జాలు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు నామమాత్రమేనని మండిపడ్డారు ప్రపంచ దేశాలు గర్వించదగ్గ విధంగా రాజ్యాంగ రచన చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరుపై భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూశాఖ అధికారులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో మాలమహనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ పాల్గొన్నారు.

8న విద్యా సంస్థల బంద్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని ఎస్టీయు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి యువజన రౌండ్ టేబుల్ సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు అధ్యక్షతన జరిగింది. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయొద్దని ఇంకెంతకాలం విద్యార్థుల జీవితాలను చీకటి రోజుల్లోకి నెట్టివేస్తారని నవంబర్ 8న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శివా రెడ్డి, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.అంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ రాజేంద్ర, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్ర, పీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నాగేంద్రలు ప్రకటించారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశాబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, కేంద్ర ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యాయన్నారు. బ్రాహ్మని ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకస్థాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామిలు మాత్రం ఇస్తూ, చేస్తూ వస్తున్నాయని, చివరికి, తక్కువ సామర్థ్యం తో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకస్థాపన 8800 కోట్లతో చేసిన తొలి విడుదల 3300 కోట్ల పెట్టుబడి పెట్టి ఏటా 10లక్షల టన్నులతో చేసిందన్నారు. అన్నీ గాలి మీద నీటి బుడగలే సీమ ప్రాంత ప్రజలను ఆంధ్రప్రదేశ్ను మోసం చేస్తున్న పాలక ప్రభుత్వాల ప్రతినిధులు మాత్రం వ్యక్తిగత రాజకీయ స్వార్థాలలో మేడలు కడుతున్నారు సీమలో డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ కు వలస వెళుతున్నారని, ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమనే పరిశ్రమ పూర్తతే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే నీళ్లలేక వర్షాలు లేక కరువుతో వున్నా ఈ ప్రాంతం కడప ఉక్కు పరిశ్రమా వస్తే భారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఇక్కడే వేలాది మందికి ఉపాది దొరుకు తుందన్నారు. అందుకోసం విద్యార్థులు, యువకులు కలిసి నవంబర్ 8న జరిగే బంద్ ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చరు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కె తలమాణికంగా వున్నా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయదానికి కేంద్ర సిద్ధపండిదని, అయితే ఛత్తీస్‌ఘడ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని కేంద్ర బిజెపి నాయకత్వం అక్కడ దొరికే ఇనుప ఖనిజం తో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో నిర్మిస్తామని ఎన్నికల వేల హామీలు ఇచ్చిందన్నారు. కాబట్టి ఇదంతా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయాలా కోసం కార్పొరేట్ వ్యక్తుల కోసం విశాఖ ఉక్కును బలి చేస్తున్నారని దీని తిప్పి కొట్టెందుకు నవంబర్ 8 న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ ను జిల్లాలో ప్రతి మూల ప్రతి విద్యార్థి సంస్థ ఉద్యమ నిలయాలుగా మార్చాలని అభివృద్ధి కాంక్షించే మేధావులంతా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సునీల్, నగర ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివశంకర్, అధ్యక్షులు బి.అరుణ్, పీడీఎస్‌యు కార్యదర్శి శ్రీనాథ్, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి డీఎం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో టీడీపీ నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. చంద్రబాబుపై అక్రమ కేసులను బనాయిస్తూ రాజకీయ కుట్రలకు పాల్పడుతున్న జగనాసురుడు జగన్‌కు కళ్లు తెరిపిద్దామంటూ ఆ పార్టీ శ్రేణులు నిరసన గళం విప్పారు. కాగా మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ఆదివారం రాత్రి 7గంటల ప్రాంతంలో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులు వారి ఇళ్లలోని బాల్కనీలలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలపాలంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. లోకేష్ ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం రాత్రి ఆ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ తీరుపై ఆ పార్టీ శ్రేణులు ధ్వజమెత్తారు. రానున్న కాలంలో జగన్‌కు ప్రజలే తగు గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోటూరు నాగభూషణం, పివి రమణ, తిప్పారెడ్డి, పూల అల్లాబక్స్, కాటా రామయ్య, మహబూబ్, షరీఫ్, హబీబ్‌లాడెన్, యుగంధర్, వేణుగోపాల్‌రెడ్డి,జిలాని,చిన్నఆచారి, పక్కీరప్ప పాల్గొన్నారు.

తెలుగుతమ్ముళ్ల వినూత్న నిరసన

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ 'భూపేష్'
- 'కళ్లు తెరిపిద్దాం' విజయవంతం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్‌ను నిరసిస్తూ ఆదివారం ఆ పార్టీ పిలుపుమేరకు ఊరూవాడ తెలుగుతమ్ముళ్లు వినూత్న కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సారథ్యంలో జమ్మలమడుగులో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.లింగారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డితో పాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొని ప్రభుత్వతీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు ఇళ్లు, కార్యాలయాల నుండి వీధుల్లోకి వచ్చి సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినదిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కనువిప్పు కలగాలని స్లోగన్స్ ఇచ్చారు. కళ్లు తెరిపిద్దాం పేరిట ఆదివారం 7గంటల నుండి 7.05 వరకు 5నిముషాల పాటు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ చంద్రబాబును గత 52 రోజులుగా రిమాండ్‌లో ఉంచడం ప్రభుత్వ కుట్రలకు నిదర్శనమని మండిపడ్డారు. జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

వైసీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని మహేశ్వరనగర్ కాలనీకి చెందిన జి.సంతోష్‌రెడ్డితో పాటు పలువురు ఆదివారం వైసీపీలో చేరారు. సంతోష్‌రెడ్డి నిన్న మొన్నటి వరకు టీడీపీ వెంట నడవగా నేడు స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని పోట్లదుర్తికి చెందిన సారెడ్డి ఓబుల్‌రెడ్డి సారథ్యంలో వైకాపాలో చేరారు. ఎమ్మెల్యే వీరికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.

నిజం గెలవాలి కళ్ళు తెరిపిద్దాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఆదివారం నగరంలోని రహమ తీయ ఫంక్షన్ హాల్ వద్ద నిజం గెలవాలి కళ్ళు తెరిపిద్దాం అని నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలంకాన్ పల్లి లక్ష్మీరెడ్డి యువ నాయకులు మన్మోహన్ రెడ్డిలఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా దౌర్జన్యాలు అక్రమ అరెస్టులు నిర్బంధాలు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం గెలుస్తుందని ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్నారని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఆమూరి బాలదాసు కొండ సుబ్బయ్య వెంకటేష్ యాదవ్ అడ్వకేట్ శివశంకర్ రెడ్డి ఓబుల్ రెడ్డి జయరాం రెడ్డి మహిళా నాయకురాలు స్వర్ణలత నిర్మల ఉమాదేవి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలనకు అంత మొందిద్దాం

సంకెళ్లతో సంకల్పాన్ని ఆపలేరు: నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజక వర్గం లోని కలికిరి రాష్ట్రంలో అరాచక, చీకటి పాలనకు అంతమొందించి వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి కుట్రలను తిప్పికొట్టాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన నగిరిపల్లి తమ స్వగ్రాహంలో టీడీపీ కార్యకర్తలు,అభిమానులతో కళ్ళకు గంతలు కట్టుకొని "నిజంగెలవాలి" కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా,ఆయనకు మద్దతు తెలుపుతూ ఐదు నిమిషాలపాటు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిరూపయో గ్యమైన కేసులతో నిజాయితీ పరుడైన నిరపరాది చంద్రబాబును సంకెళ్లు వేయడం నిజాన్ని నిర్బంధించడమేనని ఎలాంటి ఆధారాలు లేకుండా యాభై రోజులుగా జైలు గోడల మధ్య బంధించడం ఏంటని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం, నాయకులు చేస్తున్న దూరాగతాలకు ప్రజలదృష్టికి తీసుకోవెళ్ల డంతోపాటు, వీరుచేస్తున్న అక్రమాలు, దౌర్జన్యాలు ఎండకడుతున్నాడని చంద్రబాబును ప్రజల మధ్యకు రానీకుండా చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచ పఠంలో కనబర్చి ప్రపంచ మంతా చంద్రబాబు వైపు చూసే విధంగా సంచలనంగా నిలిచారని అన్నారు. దేశవిదేశాలనుండి పెట్టుబళ్ళు తెప్పించడం, యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభివృద్ధిని పరుగులు పెట్టించి, రాష్ట్రముఖచిత్రాన్ని మార్చే సత్తా ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. ఉచిత పథకాలకు అమ్ముడుపోకుండా అభివృద్ధిని ప్రశ్నిస్తే భవిషత్తు బాగుంటుందని ప్రజల నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే అధికారం ప్రజలకే ఉందని అన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

కత్తితో దాడి చేసిన వారిపై కేసు నమోదు:డీఎస్పీ నాగరాజు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీరోడ్డులో శనివారం 12:45గంటలకు వైఎస్సార్‌సీపీ కార్యకర్త బెనర్జీపై కొడవలితో దాడి చేసిన కేసులో వెంకటరామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టీడీపీ వర్గీయులు భరత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి (అలియాస్ రాము), టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఇంచార్జ్ డీఎస్పీ నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం కేవీఆర్ ఆసుపత్రిలో దాడికి గురైన చెనర్జీతో డీఎస్పీ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఫిర్యాదుదారుడు వెంకట్రామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు భరత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

పెంచిన విద్యుత్ చార్జీలపై క్షేత్రస్థాయి ఉద్యమం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన క్షేత్రస్థాయి ఉద్యమంలో భాగంగా సచివాలయాల వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచబోమని, విద్యుత్ భారాలు తగ్గించి, నాణ్యమైన విద్యుత్ను నిరాటంకంగా వ్యవ సాయానికి, గృహావసరాలకు, పారిశ్రామిక రంగానికి అందిస్తామని పదేపదే హామీ ఇచ్చియున్నారు. అధికారం చేపట్టిన ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో సర్చార్జీలు, సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతోనూ, మరోవైపున స్మార్ట్‌మీటర్ల పేరుతోనూ ప్రజలపై అసాధారణ భారాలను మోపియున్నారు. 8 సార్లు కరెంట్ చార్జీలను పెంచి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలకు తిలోదకాలిచ్చారు అన్నారు. ఒక ఇంట్లో 10 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తే యూనిట్ రూ.1.90 పై? చొప్పున రూ. 19లు అయితే ఫిక్స్ చార్జీలు రూ.30లు, కస్టమర్ చార్జీలు రూ.25లు, 2014-19లో వాడుకున్న కరెంటుకు రూ.105లు, 2020-21లో వాడుకున్న కరెంటుకు రూ.62లు, 2023 ఏప్రియల్లో వాడుకున్న కరెంటుకు రూ.175లు మొత్తం రూ.342లు అదనంగా వడ్డిస్తు న్నారు. వాస్తవబిల్లు 5% అయితే అడ్డగోలుగా వేసిన బిల్లు 95%గా ఉన్నది అని వాపో యారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు-2020 పేరుతో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలను పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు సంస్కరణలు చేపట్టింది. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అప్పులిచ్చేందుకు మార్కులు ప్రాతి పదికగా ఉంటాయన్న షరతులను పెట్టగా, కొన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు వ్యతిరేకించినా తమ ప్రభుత్వం అమలుకు పూనుకున్నది, ఒకవైపు నష్టాల పేరుతో ప్రజలపై అదనపు విద్యుత్ భారాలను అడ్డగోలుగా మోపుతూ మరోవైపు అవసరం లేకున్నా కొత్త స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు అదానీ, షిర్డిసాయి కంపెనీలకు కాంట్రాక్టులిచ్చి చీకటి ఒప్పందాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను పూర్తిస్థాయిలో నష్టపరు స్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో 25 కెవిఎ ట్రాన్స్ఫా ర్మర్ ఖరీదు రూ.58,569,30లు ఉండగా, నేడు మీ ప్రభుత్వం రూ. 1,78,800కు పెంచి కొనుగోలు చేయబోతున్నది. గతంలో 100 కెవిఎ రూ.1,20,311 ఉండగా, నేడు రూ. 3,58,000లకు పెంచబడినది. ఈ అడ్డగోలు దోపిడీకి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేస్తూ ఈ క్రింది అంశ ములను పరిశీలించి, తక్షణం విద్యుత్ చార్జీలను పూర్తిగా తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. గృహావసరాలకు విద్యుత్ను యూనిట్ రూ.1కే అందించాలి. ప్రజలను విద్యుత్ భారాల నుండి కాపాడాలి అని జగన్ ప్రభుత్వకాలంలో 8 పర్యాయాలుగా పెంచిన అన్నిరకాల విద్యుత్ భారాలను పూర్తిగా రద్దుచేయాలి అన్నారు. గృహాలకు పెట్టదలచిన స్మార్ట్ మీటర్ల కార్యక్రమాన్ని విరమించాలి. ఎస్సి, ఎస్టి, బిసి, వృత్తిదారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్నిరకాల రాయితీలను అమలుచేయాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగ ప్రైవేటీకరణను విరమించాలి. 2022 విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించాలి. అదానీ, షిర్డిసాయి తదితర కార్పొరేట్ సంస్థలతో చేసుకుంటున్న దుర్మార్గపు ఒప్పందా లను రద్దుచేయాలి అని డిమాండ్ చేశారు. అందుకోసం ప్రజలతో సంతకాలు చేయించి గ్రామం వార్డు సచివాలయాల ఆందోళన ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రాలు పంపను న్నట్లు వారు తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుబ్రహ్మణ్యం, కే.సి.బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు టి.మనోహర్ రెడ్డి, కె.మునెయ్య పాల్గొన్నారు.

పెచ్చుమీరుతున్న వైసీపీ దౌర్జన్యాలు

విశాలాంధ్ర-కడప రూరల్ : కావలి సమీపంలో మద్దూరుపాడు జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను వైసిపి గుండాలు చితకబాదటం మరవక మునుపే పీలేరులో సచివాలయ సర్వేయర్‌పై దాడికి పాల్పడ్డారని ఇలా వరుసగా ఉద్యోగుల పైన వైసీపీ నాయకుల దాష్టికాలను, దాడులను, దౌర్జన్యాలను ఎఐటియుసి తీవ్రంగా ఖండిస్తున్నదని దాడికి పాల్పడ్డ ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగస్తుల బస్సు హారన్ మోతకే వచ్చే ఎన్నికల్లో వైసిపి బేజారెత్తిపోతోందనీ హెచ్చరించారు. దాడికి పాల్పడిన వైసీపి గూండాలను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

పుష్పగిరిలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -వల్లూరు : ఆధ్యాత్మిక జీవితంలో ఎంతో ఆనందంగా ఉంటుదని హైకోర్టు జడ్జి దుర్గాప్రసాదరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జి దుర్గారావు వారి సతీమణి నీ ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతు వల్లూరు మండల కేంద్రంలోని దక్షిణ కాశి పుష్పగిరి ఎంతో పేరుగాంచిన క్షేత్రమని తెలిపారు. స్వామి వారిని దర్శించు కోవడం తమ అదష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. దర్శనం అనంతరం ఆలయం యొక్క విశిష్టత జడ్జికి ఆలయ అర్చకులు వివరించారు పుష్పగిరి లో వెలకట్టలేని శిల్పకళా సంపద ఉందని జడ్జికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిలు ,మండల అధికారులు పాల్గొన్నారు.

శ్రీ అంకమ్మతల్లి ఆలయ పునరుద్దరణ
రూ.22లక్షలతో గర్భగుడి, గోపురం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి నడిటూరులో శిథిలావస్థలో ఉన్న శ్రీ అంకమ్మతల్లి ఆలయ పునరుద్దరణ పనులకు శ్రీకారం జరిగింది. సుమారు రూ.70లక్షలతో ఈ ఆలయాన్ని పున: నిర్మిస్తున్నారు. అందులో భాగంగా రూ.22లక్షలతో గర్భగుడి, గోపురం పనులు చేపట్టారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన శిల్పి సపతి సుబ్రమణ్యంతో ఆ మేరకు పనుల ఒప్పందం జరిగింది. ఇందుకు సంబందించి అడ్వాన్సు చెల్లించి అగ్రిమెంటు కుదుర్చుకున్నారు. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న శ్రీ అంకమ్మతల్లి ఆలయాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభంకావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జి.చెన్నకేశవరెడ్డి, కెవి సుబ్బారెడ్డి, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, జిల్లెల్ల లక్ష్మీనారాయణరెడ్డి, కత్తి ప్రతాప్‌రెడ్డి, ఎస్.మదుసూదన్‌రెడ్డి, గోపీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవలకు సహకారం అందిస్తాం

విశాలాంధ్ర-పులివెందుల: మానవత స్వచ్చంద సంస్థ సేవలకు తమ వంతు సహకారం అందిస్తామని విద్యాధరి విద్యాసంస్థల అధినేత భాను ప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక పింఛన్ల సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన నెలవారీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా సంస్థ సేవలు అంచలంచెలుగా ఎదగడం అభినందనీయ మన్నారు. ఇప్పటికే అనేక సేవలందించి ప్రజల మన్ననలను పొందడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విశిష్టమైన సేవలను అందించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఆ మేరకు తమ వంతు తాను కూడా సహకరిస్తానని భాను ప్రకాష్ వెల్లడించారు. విశ్వనాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానవతా సంస్థ చైర్మన్ కొండారెడ్డి, న్యాయవాది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక శిల్పారామంలో వారాంతపు కార్యక్రమంలో భాగంగా పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బాలాజీ ఈవెంట్స్ డేకార్స్ అలాగే బృందావన్ ఫంక్షన్ హాల్ వారి సౌజన్యంతో నాట్యాచార్యుని మానస అధ్వర్యంలో, సత్యసాయి జిల్లా ధర్మవరం మానస నృత్య కళాకేంద్రం చిన్నారుల ఆధ్వర్యంలో క్లాసికల్ మరియు జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఆనంద నర్తన గణపతిం పాటతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు, ప్రణవాలయ పాహి పరిపాలయ పరమేశి, రామ కోదండ రామ, భావములోన బాహ్యమునందును, శంభో శివ శంభో, వరాహ రూపం.. దైవ వరిష్ఠం తదితెర సంప్రదాయ నృత్యాలుతో హుషారుగా సాగింది. గురువు మానస అనేక ప్రదశాలలో ఎన్నో విభిన్న పట్టణాలలో అనేక ప్రదర్శనలు చేశారు. అంతేకాకుండా వీరు 2017లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం సాధించారు. 2021లో నంది అవార్డు కూడా పొందారు. "నృత్యఘురి", "కళాకౌముది", "నృత్య రత్నాకర" వంటి ఎన్నో అవార్డులు కూడా పొందారు. ప్రస్తుతం వీరు ధర్మవరం పట్టణంలో 30 మంది చిన్నారులకు నృత్య శిక్షణ ఇస్తున్నారు. కార్యక్రమంలో బాలాజీ, శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సేవలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గౌరవ శ్రీమతి జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో కడప, శాశ్వత లోక్ అదాలత్ మరియు పబ్లిక్ యుటిలిటీ సేవలు చైర్మన్ స్వర్ణ ప్రసాద్, ఎం.ప్రదీప్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారు న్యాయ సేవాసదన్, కడప నందు "ప్రజా ప్రయోజిత మరియు న్యాయ సేవలపై " జిల్లా అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాశ్వత లోక్ అదాలత్ మరియు పబ్లిక్ యుటిలిటీ సేవలు ఇలా ఉన్నాయి. రవాణా సేవలు, పోస్టల్ టెలిఫోన్ సేవలు, విద్యుత్ సరఫరా కాంతి లేదా నీరు సేవలు, ప్రజా సంరక్షణ లేదా పారిశుధ్యం, ఆసుపత్రిలో సేవలు డిస్పెన్సరీ, బీమా సేవ, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సంస్థలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా లేదా విద్యాసంస్థలు, హౌసింగ్ మరియు రియల్ ఎస్టేట్ సేవలు, శాశ్వత లోక్ అదాలత్, పార్టీల మధ్య వివాదంలో ఉన్న విషయాన్ని సామరస్యపూర్వక పరిష్కారం ద్వారా లేదా అర్హతల ఆధారంగా పరిష్కరించబడుతుంది. పార్టీలు సెటిల్‌మెంట్‌కు రాకుంటే, మెరిట్‌ల ఆధారంగా అవార్డులను ఆమోదించడానికి శాశ్వత లోక్ అదాలత్‌లకు న్యాయనిర్ణేత అధికారం ఉంది. ఈ లోక్ అదాలత్‌లు సంబంధిత జిల్లా ప్రధాన కార్యాలయంలో న్యాయసేవాసదన్ భవన సముదాయాలలో పనిచేస్తున్నాయి. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987లోని సెక్షన్-22ఎలో పేర్కొన్న అన్ని సేవలకు సంబంధించి, సేవా లోపం, పరిహారం కోసం క్లెయిమ్ మరియు డబ్బు రికవరీ మొదలైన వాటికి సంబంధించిన వివాదాలను శాశ్వత లోక్ అదాలత్ పరిష్కరించగలదు. చట్టంలోని సెక్షన్-22ఎ (బి), (10) ప్రస్తుతం పది పబ్లిక్ యుటిలిటీ సేవలను నిర్వచిస్తుంది. పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్‌కు సంబంధించిన వివాదాలను శాశ్వత లోక్ అదాలత్ పరిష్కరిస్తుంది. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీ చేరిన అమృత కలశాలు

విశాలాంధ్ర-పులివెందుల: వైయస్సార్ జిల్లా నుంచి బయలుదేరిన అమృత కలశాలు ఆదివారం ఢిల్లీ చేరాయి. ఆజాదీకా అమృత మహోత్స వం కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ జిల్లా నుంచి వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో వైఎస్సార్ జిల్లా నోడల్ అధికారి మెమ్మెల రాజు ఆధ్వర్యంలో మట్టి కలశాలని తీసుకొని శుక్రవారం బయలుదేరిన ఈ స్వచ్ఛంద సంస్థల బృందం ఆదివారం మధ్యాహ్న ప్రాంతానికి ఢిల్లీ చేరుకుంది. అక్కడ సోమ మంగళ వారాలలో అమృత కలశాలకు సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం నవంబరు మూడవ తేదీన తాము ఢిల్లీ నుంచి విజయవాడ అటు నుంచి వైయస్సార్ జిల్లాకు చేరుకుంటామని రాజు వెల్లడించారు. అమృత మహోత్సవ కార్యక్రమంలో అమృత కలశాలను ఢిల్లీకి తీసుకెళ్లడం తమకెంతో స్ఫూర్తి నిచ్చిందన్నారు.

ఘనంగా గార్మి పండగ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలోని బెస్తవీధిలో ముస్లింలు గార్మి పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ గార్మి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేజర్ పంచా యతీ సర్పంచ్ యనమల సుధాకర్ హాజరయ్యారు. గార్మి పండుగ పురస్కరించు కొని ముస్లింలు భారీగా విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో సర్పంచ్ యనమల సుధాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి వెంకటేశ్వర్లు ...మాజీ వైస్ ప్రెసిడెం ట్ షరీఫ్, రాజీవ్ భాష బాబు, సయ్యద్, జిఎం భాష, రహిమాన్, అమీర్, దర్గా ప్రెసిడెంట్ బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్లతో అవస్థలు పడుతున్న యాత్రికులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్ర మైన శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పురవీధుల్లో అంగళ్లు రోజు రోజుకు ముందుకురావడంతో అంగళ్ల వద్ద బెంచీలు, రోడ్లపై కుర్చీలు వేయడంతో యాత్రికులు తీవ్రస్థాయిలో ఇబ్బందికి గురౌతున్నారు. వాహణాలు కూడ అక్కడనే నిలిపివేయడం పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహణాల రోడ్లపై నిలిపివేయడంతో ఇటు ప్రైవేటు వాహణాలు కూడ, ద్విచక్ర వాహణాలు కూడ అక్కడనే అడ్డుగా నిలబెట్టడంతో యాత్రికులకు ఇబ్బందులు తప్పడంలేదు. అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. లోకల్ టూ వీలర్స్ వాహణాలు వారి అంగళ్ల ముందు పెడితే వారు తిట్టడం జరుగుతుంది. గతంలో పోలీసులు, మఠం యాజమాన్యం డ్రైనేజ్ పైనే అంగళ్లు ఉండాలని ఒక నింధనలను ఎల్లో లైన్సను కూడ ఉంచడం జరిగింది. కానీ అంగడి యాజమాన్యాలను వాటిని ధిక్కరించి అంగళ్లు ముందుకు రావడం యాత్రికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇప్పటికైన సంబంధించిన అధికారులు దృష్టిపెట్టాలని గతంలో చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయన్నారు. అలా జరగకుండా దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని భక్తులు, యాత్రికులు కోరుతున్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్తలాల ఆక్రమణ పర్వాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు చంద్రారెడ్డి , ప్రసాద్ రావు , రాఘవేంద్ర లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మొహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం టి.వెలమవారిపల్లె పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 773లో ఆక్రమణలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. వేంపల్లె మండలంలోని టి.వెలమవారిపల్లెలో గ్రామస్థాయి అధికారి సహాయంతో ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమించుకుంటున్నారని వారు ఆరోపించారు. టి.వెలమవారిపల్లె గ్రామంలో సర్వే నెంబర్ 773లో ఆశోక్ నగర్ రహదారి పై ఇంటి నిర్మాణాలు ప్రభుత్వం నిబంధనలు వ్యతిరేకంగా చేపట్టారని హైకోర్టు నందు పిర్యాదులు ఉన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. టి.వెలమవారిపల్లె గ్రామంలో ఇదే సర్వే నెంబర్‌లో ఓ వ్యక్తి దాదాపుగా 20 సెంట్లు స్థలాన్ని ఆక్రమించి చదును చేసినట్లు వారు వెల్లడించారు. ఆక్రమణ విషయంలో గ్రామస్థాయి అధికారిపై అనేక ఆరోపణలు ఉన్నాయని అతని ఆస్థులపైన విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ఓ ప్రజాప్రతినిధి అండదండలతోనే ఆక్రమణలు జోరుగా జరుగుతున్నాయని వారు తెలిపారు. నేర చరిత్ర కలిగిన ఓ నేత దీన్నిఅడ్డం పెట్టుకుని ప్రశ్నించే స్థానికులను బెదిరిస్తున్నారని వారు పేర్కొన్నారు. టి.వెలమవారిపల్లె గ్రామం సర్వే నెంబర్ 773లో ఆక్రమణలపై విచారణ చేసి ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అడ్డుకోవాలని లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

త్వరలో ఇంటింటికి ఇందిరా కాంగ్రెస్: వేలూరు

విశాలాంధ్ర-పులివెందుల: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ఇందిరా కాంగ్రెస్ కార్యక్ర మాన్ని చేపట్టనున్నట్లు ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇంచార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలపై ప్రజలకు వివరించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఇందిరాగాంధీ ప్రజలకు చేసిన సేవలతో పాటు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన పథకాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను కూడా ప్రజలకు వివరిస్తామన్నారు. ఏ పార్టీ కూడా చేయలేనటువంటి ప్రజా సంబంధిత పథకాలను ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల ముందు ఉంచి వాటిని ఆచరణలోకి తెచ్చిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడానికి కాంగ్రెస్‌పార్టీ కసరత్తు చేస్తోందన్నారు. ఆ దిశగా రాష్ట్ర నాయకులు అడుగులు వేస్తున్నారన్నారు. ప్రజల కూడా మార్పు కోరుకుంటున్నారన్నారు. అందులో ప్రధానంగా విభజన అంశాలు నెరవేర్చడం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని ప్రజలకు తేలిపోయిందన్నారు. కావున రానున్న ఎన్నికల నేపథ్యంలో గడప గడపకు ఇందిరమ్మ సేవలను తీసుకెళ్లి ప్రజా మద్దతు కోరుతామని ఆయన స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు శ్రీకాంత్, మహేంద్ర, వెంకటేష్, వెంగళరెడ్డి, అరుణ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కడప : కడప నగరంలోని మెడికేర్ హాస్పిటల్ లో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ మహబూబ్ అలీ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు మూడు వేల విలువ గల రక్త పరీక్షలు, గుండెకి సంబందించిన పరీక్షలు అందించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం దాదాపు రెండు వందల మంది పాల్గొన్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ మహబూబ్‌అలీ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒకరు ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలని, షుగర్ ఉన్న వారు సరైన క్రమంలో మందులు తీసుకుంటూ షుగర్ అదుపులో ఉంచుకోవచ్చు అని తెలిపారు. 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తరచుగా వైద్య పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సయిద్ నూర్, షాహిద్ పఠాన్, భార్గవి, శిరీష రెడ్డి, వైష్ణవి, సువర్ణలతో పాటు మెడికల్ రెప్‌లు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపును సామరస్యంగా పరిష్కరించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సొంత రాజ్యాంగంతో సీఎం పరిపాల న మత విశ్వాసాలను, విభిన్న మతాల సారాంశానికి కనీసం గౌరవం ఇవ్వకుండా తన సొంత రాజ్యాంగంతో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పరిపాలన చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని కృష్ణాకూడలిలో ఆక్రమణలు తొలగిస్తున్న యాకుబాబ్ మసీదు ప్రాంగణాన్ని కడప ఇన్చార్జి మాధవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక చిన్న సమస్యకు పరిష్కారంచూపడంలో ప్రభుత్వం విఫలమైందని సీఎం సొంత జిల్లా, డిప్యూటీ సీఎం అంజాదబాషా నియోజకవర్గంలో ఒక మసీదు సమస్య వస్తే దాన్ని సామరస్యాంగా పరిష్కరించకుండా ప్రభుత్వ జీవోను తుంగలో తొక్కి ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాగే రాయచోటిలో మసీదు సమస్య టిడిపి హయాంలో మేము సామరస్యంగా పరిష్కరించామన్నారు అలాగే కడప నగరంలోని నడిబొడ్డులో ఉన్న మసీదు సమస్యను ఎందుకు సామరస్యాంగా పరిష్కరించలేక పోతున్నారో తెలియకుండా ఉందన్నారు. అధికారం ఉందని పోలీసుల అండతో తొలగించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ప్రజల ఇబ్బందులు తలెత్తితే డిప్యూటీ సీఎం అంజాబ్బాషా పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు జిలానీబాషా, మాసాపేటశివ, జియావుద్దీన్ పాల్గొన్నారు.

వేంపల్లెలో మానవత నెలవారి సమావేశం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో ఆదివారం మానవత సంస్థ ఆధ్వర్యంలో నెలవారి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు, మాజీ జడ్పిటిసి డాక్టర్ ఎస్. ఎఫ్. బాషా విచ్చేసి ఆరోగ్యకరమైన జీవనంపై మంచి సందేశం ఇచ్చారు. మానవత సభ్యత్వాలు 500 చేరుకోవడం నిజంగా ఆనందకరమని చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈరోజు మానవత కార్యవర్గ సభ్యులు కావలి ముత్యాలయ్య, ఆలమూరు శివ మరియు నాగరాజు రెడ్డి సభ్యత్వ నమోదు పుస్తకాలు, నగదు సంస్థకు అందజేశారు. మానవత వేంపల్లి సంస్థ తరపున ఈసారి గుండెకు సంబంధించి మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చెయ్యాలని సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఒక 15 రోజులలో మండల శాఖ వ్యాప్తంగా ప్రజలకు గుండె సమస్యలకు సంబంధించి అవగాహన కలిగించి, సమస్య గల వారికి ఉచితంగా పరీక్షలు ఉచితంగా చేయించెలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ బొజ్జా రంగారెడ్డి, కోచైర్మన్ కావలి క్రిష్ణ తేజ, డైరెక్టర్ బోర్డు సభ్యులు డాక్టర్ రంగయ్య, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, అడ్వైజరీ బోర్డ్ సభ్యులు కొప్పల గంగయ్య, డాక్టర్ రాజారాం, ఉపాధ్యక్షులు కావలి ముత్యాలయ్య, కోశాధికారి పోతిరెడ్డి శ్రావణ కుమార్ కార్యవర్గ వర్గ సభ్యులు ఆలమూరు శివ, నాగరాజు రెడ్డి, పి. జి. గోపినాథ్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ ఎస్ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కడప నగరంలోని మృత్యుంజయ కుంట్లో ఉన్న ఏపీఎస్ఆర్టీసీ ఏఐటీయూసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ ఆఫీసులో కడప జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఈవీ యూనియన్ ప్రధాన కార్యదర్శి జీవీ నర్సయ్య ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను ఆప్కో స్లో చేర్చి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ జీతాలను థర్డ్ పార్ట్ నుంచి తప్పించి ఆప్కాస్ నుండి జీతాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత ఈఎస్ఐ. పిఎఫ్ కార్మికులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపి, జె.ఏ.సి జిల్లా అధ్యక్షులు కెకె కుమార్, యూనియన్ నాన్ ఆపరేషన్, రీజనల్ సెకంటి అంకి రెడ్డి, ఏఐటీయూస కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలెట్టి, ఏపీజేఏసీ హస్సంగ్ బోర్డ్ జిల్లా అధ్యక్షులు తులసినాథ్, జోనల్ టీఆర్ఎస్ అధ్యక్షులు చంద్రాయుడు, జోనల్ టీఆర్ఎస్ సెక్రటరీ పీవీ సుబ్బయ్య, విజయ్, స్టీఫిన్, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

బెనర్జీని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శనివారం టీడీపీ తెలుగుయువత అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి కత్తితో చేసిన దాడిలో తీవ్రంగా గాయపడ్డ బెనర్జీ పట్టణంలోని కేవీఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. బెనర్జీకి అన్ని విధాలుగా అండగా ఉంటానని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు.

త్రీటౌన్ సీఐగా వెంకటరమణ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వెంకటరమణ ఆదివారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, అసాంఘీక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలి స్తామని పేర్కొన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు స్నేహభావంతో మెలగడమే కాకుండా వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లోని సిబ్బంది పనిచేస్తామని తెలిపారు.

టిడిపి బూత్ కమిటీ శిక్షణా తరగతులు



విశాలాంధ్ర-జమ్మలమడుగు : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్, తెలుగు యువత, ఐటీడీపి, సభ్యులకు శిక్షణా తరగతులు సర్వసభ సమావేశం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో నిలిచిపోయిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ను నవంబర్ 1వ తేదీ నుంచి 45 రోజులపాటు ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలతో ఇంటింటికి తిరిగి పేదలను సంపన్నులు చేయడమే టిడిపి ముఖ్య ఉద్దేశం అని ప్రజలకు తెలపాలన్నారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలు 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేస్తారన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15,000 తల్లికి వందనం ద్వారా అందజేస్తారన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి 3 సిలిం డర్లు ఫ్రీగా అందిస్తారన్నారు. జిల్లా పరిధిలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారు అన్నారు. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తారన్నారు. యువగళం పేరుతో అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి, ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 ఆర్థిక సాయం అందిస్తారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి 55 నెలలలో పేద మధ్యతరగతి వారిని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. మన నాయకుడు కడిగిన ముత్యం వలే బయటికి వస్తారన్నారు. క్లస్టర్ యూనిట్, బూత్ సభ్యులు ఓటర్ లిస్టు మీద అవగాహన ఉండి చేర్పులు మార్పులు ఉంటే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, కడప పార్లమెంట్ అధ్యక్షుడు లింగారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ పరిశీలకులు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అరుణ్ వర్ధన్ రెడ్డి, క్లస్టర్, యూనిట్, బూత్, తెలుగు యువత, ఐటీడీపీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

కళ్లకు గంతలతో టీడీపీ నేతల నిరసన

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయనకు మద్దతుగా కళ్ళకు గంతలు కట్టుకొని "నిజం గెలవాలి - కళ్ళు తెరి పిద్దాం" అంటూ గట్టిగా అరుస్తూ నినాదాలు చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపిన పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కార్యక్రమంలో భాగంగా న్యాయదేవత ఫోటో పట్టుకుని కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి అని స్వరం వినిపించిన జగన్ మోహన్ రాజు కళ్ళు ఉన్న నియంతలు పాలకుడు లాగా అభివృద్ధి చూడలేదు అభివృద్ధి అంటే బూతులు తిడతారు అక్రమ కేసులు పెడతారు న్యాయదేవత నిజాయితీపరుడు వైపు ఉంటుంది బాబు గారికి ఉన్న ప్రజా మద్దతు కళ్ళు తెరిపిద్దాం ద్వారా అవినీతితో కళ్ళు మూసుకుపోయిన నియంతకు తెలియజేస్తాను నిజం గెలవాలి అని స్వరం తాడేపల్లి అంతేకాకుండా నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నందు అవినీతి జరిగినట్లు ఎటువంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబు నాయుడు గారిపై అన్యాయం గా,అక్రమంగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ రాజకీయ కుట్రలో భాగంగానే 50 రోజులుగా జైల్లో పెట్టారన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి సర్పంచ్ కోటయ్య నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, భాస్కర్ రెడ్డి,శివ,మురగరాజు, సూర్యనారాయణ రాజు,నాగేంద్ర తులసి,రామ్మోహన్, మహిళా నాయకురాలు సుభద్ర,కంటా శివ,సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన: అధికారాన్ని అడ్డం పెట్టుకొని స్కిల్

స్కాం కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా లోకేష్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం టిడిపి నాయకుడు గంటా నరహరి ఆధ్వర్యంలో కళ్ళకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయదేవతకు గంతులు కట్టిన అంతిమంగా న్యాయమే గెలుస్తుంది అన్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌక దుకాణం డీలర్‌పై ఫిర్యాదు

విశాలాంధ్ర-రాయచోటి: మండల పరిధిలోని ఎస్ సోమవరం గ్రామం చౌక దుకాణం షాప్ నెంబర్ 28 పై అదే గ్రామానికి చెందిన వేణుగోపాల్ నాయుడు తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. షాప్ నెంబర్ 28 లోని దిగువ నల్లగుట్టపల్లి, ఎగువ నల్లగుట్టపల్లి ,ఎస్ సోమవరం, బావులకాడపల్లి గ్రామాలకు చెందిన ప్రజలకు చౌక దుకాణం డీలర్ బియ్యము చక్కెర పంపిణీ చేయకుండా కార్డు దారుల వద్ద వేలిముద్రలు వేయించుకొని బియ్యం ఇవ్వడం లేదని తెలిపారు. బియ్యం ఇవ్వకుండా మా వద్ద గుర్తులు ఎందుకు వేయించుకున్నావని గ్రామస్తులు ప్రశ్నించినట్లు తెలిపారు. బియ్యం ఇవ్వమని అడుగగా ఇస్తామని చెప్పి గ్రామస్తులను మోసం చేసినట్ల తెలిపారు. అక్టోబర్ నెలకి సంబంధించిన బియ్యం పక్కదారి పట్టినట్లు ఆరోపించారు. సదరు డీలర్ పై విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

వీరభద్రాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రి, భక్తుల సౌకర్యార్థము అన్న ప్రసాదం ఏర్పాటు చేయడమైనది అని ఆలయ చైర్మన్ పోలం రెడ్డి విజయమ్మ ఆలయ ఈవో శ్రీ డివి రమణారెడ్డిలు తెలిపారు. సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మీట్స్ లో నేషనల్ ప్రోగ్రాం టెక్నాలజీపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్డ్ లెర్నింగ్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్షను 3 రోజుల పాటు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ తెలిపారు. ఈ పరీక్ష లో 5244 మంది నమోదు చేసుకోగా 5009 మంది హాజరు అయినట్లు ఆయన అన్నారు. వివిధ సబ్జెక్ట్స్ లో ఆన్లైన్ పరీక్షల ను నీపెక్స్వు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్ష ల లో ఉతీర్ణులు అయిన విద్యార్థులకు ఆన్లైన్ సర్టిఫికెట్ ను అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు ,అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారన్నారు.

అనాథలకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-గాలివీడు: మండలము లోని బోరెడ్డి గారి పల్లెకు చెందిన కువైట్ ఆదర్శ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా వృద్ధులకు వికలాంగులకు అనాథలకు సరుకులు బియ్యం దుస్తులు పంపిణీ చేశారు. ఆది పలు ప్రాంతాలలోనీ అనాథ ఆశ్రమాలు, వికలాంగుల కేంద్రాలలో ఫౌండేషన్ సభ్యుల ఆంజనేయులు బాలాజీ లు వృద్ధులకు వికలాంగులకు అనాథలకు సరుకులు దుస్తులు అందజేశారు. కువైట్ లోని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ. 20 లక్షల మేర వృద్ధులు వికలాంగుల అనాథల సేవలకు ఎంతో కొంత సహాయం చేయాలనే సేవా భావంతో వినియోగిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

వాల్మీకిపురం దర్గాలో గార్మి పండగ

విశాలాంధ్ర-పీలేరు: వాల్మీకిపురం హసేన్ ఖాన్ వీధి లో హజరత్ ఖాజా పీర్ మస్తాన్ వలి దర్గా యందు గ్యార్మీ పండగ ఘనంగా నిర్వహించారు హజరత్ మహబూబ్ సుభాని స్వామి పేరిట ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పట్టణంలోని మత పెద్దలు మౌల్వీలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు దర్గాలో పువ్వుల చాదర్ సమర్పించడం జరిగింది.

శరవేగంగా వసతి నిలయం పనులు

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థము 92 రూముల వసతి నిలయం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం వీరభద్ర స్వామి రెసిడెన్సి ఫస్ట్ ఫ్లోర్ మోల్డింగ్ వేసి ఉన్నాంని ఆలయ చైర్మన్ పోలం రెడ్డి విజయమ్మ, ఈవో డివి రమణారెడ్డి గారు తెలియజేశారు.

రాష్ట్ర కార్యదర్శిగా చలపాటి హరినాథ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కర్నూలు జిల్లాలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ గౌరవ అధ్యక్షు లు టిజి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన మహాసభలో రైల్వే కోడూరు మండలానికి చెందిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు చలపాటి హరినాథ్‌ను రాష్ట్ర మహాసభ కార్యదర్శి గా ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. హరినాథ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘం పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర పదవి తనకు అప్పగించిన గౌరవ అధ్యక్షులు టిజి వెంకటేష్ కు, ఆర్యవైశ్య మహసభ అధ్యక్షులు చిన్నరామ సత్యనారాయణ కు,మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు కు తోటి మిత్రులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు.

రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ ప్రభుత్వం రావడం ఖాయం

విశాలాంధ్ర-పీలేరు: జనసేన పార్టీ వాయల్పాడు మండల కమిటీ అంతర్గత సమావేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటించిన తరువాత వాయల్పాడు మండలంలోని జగ్రావారి పల్లిలో మండల అధ్యక్షుడు మండెం కిషోర్ అధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పీలేరు నియోజకవర్గ ఇంచార్జి బెజవాడ దినేష్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి హాజరయ్యారు. సమావేశంలో బెజవాడ దినేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం ప్రభు త్వం రావడం ఖాయం అని చెబుతూ అందుకోసం వాయల్పాడు మండలంలో జనసేన నాయకు లు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీతో కలిసి ఎలాంటి కార్యక్రమాలు చేయాలో మండల జనసేన తెలుగుదేశం సమన్వయ కమిటీ ఎలా ఏర్పాటు చేయాలో దిశా నిర్దేశం చేయడం జరిగింది. పొత్తులో భాగంగా పీలేరు నియోజకవర్గ సీటు ఎవరికి వచ్చినా కలిసికట్టుగా పనిచేసి దుర్మార్గపు పార్టీని గద్దె దించే దిశగా పనిచేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అమ్మిట్టి సందీప్, తుమ్మల మహేష్, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, రెడ్డెప్ప బాలు(పత్తేపురం), నవీన్ కుమార్, లోకేష్, కార్యదర్శులు బాలరాజు, ప్రశాంత్, యుగంధర్, భాను వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బలిజలపై దాడులు అధికార పార్టీ కుట్ర

విశాలాంధ్ర-రాయచోటి: బలిజలపై దాడులు అధికార పార్టీ కుట్ర అని కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా, మరియు అధ్యక్షులు రెడ్డి రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబులు అన్నారు. ఆదివారం ఏరా&్పటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెనుగొండ గోరంట్ల లో వార్త ఈశ్వర్ పై వైసిపీ ఆకతాయిలు చేసిన దాడిని , అన్నమయ్య జిల్లా, రాయచోటి బలిజ సంఘం నేతలు తీవ్రంగా ఖండిస్తున్నాం.బలిజల పై దాడులు చేస్తూ పైసాచిక ఆనందాన్ని పొందుతూ అధికార పార్టీ అల్లరిమూకల దాడులను తిప్పి కొట్టడానికి రాష్ట్ర వ్యాప్తంగా బలిజలను ఏకతాటి పైకి తెచ్చి ఈశ్వర్ రాయల్ కు అండగా ఉంటామన్నారు. ఈశ్వర్ రాయల్ ను తీవ్రంగా గాయపరిస్తే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం పోలీసుల నిర్లక్ష్యం వల్లనే ఈశ్వర్ పై దాడికి వైసిపీ అల్లరిమూకలు తెగబడ్డారన్నారు, ఈ దాడికి రాష్ట్ర మంత్రి అంబటి ఏం సమాధానం చెప్తారు అని రాష్ట్రంలో కులాలను రెచ్చగొట్టే ఈ మంత్రిగారు సొంత సామాజిక వర్గం మీద జరిగిన దాడికి మంత్రి నోరు విప్పాలని లేదా మంత్రి రాంబాబు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈశ్వర్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని లేనిపక్షం లో రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో బలిజ సంఘీయులు కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో బలిజ సంఘం నేతలు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు

విశాలాంధ్ర -రామసముద్రం: అరాచక వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌను వారి విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు ఆదివారం స్థానిక చెక్పోస్ట్ కూడలిలో కళ్ళకు గంతులు కట్టుకొని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా 50 రోజుల నుండి జైల్లో పెట్టారని మండిపడ్డారు . ప్రభుత్వ అక్రమాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని తెలిపారు .

పీలేరు పీఎస్‌లో సంతకాలు చేసి బయటకు వచ్చిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పీలేరు:- పుంగనూరులో పోలీసులు అక్రమ కేసు బనాయించిన ఘటనలో ఆదివారం పీలేరు పోలీస్ స్టేషన్ లో పుంగనూరు కేసులోని టీడీపీ నాయకులు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వలిగట్ల వెంకటరమణ, వాల్మీకిపురం మండలం టీడీపీ అధ్యక్షులు గుర్రంమల్లికార్జునరెడ్డి,పుంగనూరుమైనారిటీనాయకులు సయ్యద్ సోహెల్ బాషాలు సంతకాలు చేశారు. ఈసందర్భంగా వారు మాటలాడుతు అతి తక్కువ కాలంలో రానున్న ఎన్నికలలో పీలేరు నియోజకవర్గం నుంచి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని, పుంగనూరు నియోజకవర్గం నుంచి చల్లా రామచంద్రా రెడ్డి ని, గెలిపించి తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు కానుకగా ఇస్తామని తెలిపారు.

ప్రభుత్వ అధికారులపై దాడి అమానుషం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ పై దాడికి యత్నించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి వారిని తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.వైసిపి ప్రభుత్వం లో ప్రభుత్వ ఉద్యోగస్తులపై ఆ పార్టీ నాయకుల దాడులు ఎక్కువయ్యాయని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ అన్నారు రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్, అదేవిధంగా మరొక మహిళా డాక్టర్ రాయచోటి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయంలోనే అధికారులపై దాడులకు పాల్పడడం చూసామన్నారు. గడిచిన రెండు మూడు రోజుల్లో నెల్లూరు జిల్లాలో కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్ పై దారుణంగా దాడి చేయడం , పీలేరు పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో సర్వేర్ పై దౌర్జన్యం చేసి దుర్భాషలాడటం చూస్తుంటే ఈ రాష్ట్రంలో వారు చెప్పినది వినకుంటే అధికారులైనా ప్రతిపక్ష నాయకులైన, ప్రజాస్వామిక వాదులైన ఎవరిపైన మేము దాడులు చేస్తాం అని బరితెగించి ఉన్నారన్నారు. ఈ సంఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసిన అధికార పార్టీ నాయకుల వత్తిళ్ల వల్ల వారిని ఏమి చేసుకోలేక పోలీసులు ఆత్మసాక్షిని చంపుకుని పనిచేస్తున్నారన్నారు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అధికారులకు అండగా ఉండి వారి పక్షాన పోరాటం చేస్తుందన్నారు.

జనసేనకు అపురూప స్పందన

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి లో నీరుగట్టువారిపల్లి లో పురం నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామ దాస్ చౌదరికి ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగాగంగారపు రాందాస్ చౌదరి గారు మాట్లాడుతూ 34 వ వార్డు లో గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీచేసి జనసేన పార్టీ కోసం నిరంతరం కష్టపడే నిబద్ధత కలిగిన నాయకుడు పురం నగేష్ అని మున్సిపల్ ఎన్నికలలో ఎన్ని ప్రలోభలు పెట్టినా లొంగని నికాసైన నాయకుడని ఇంటింటా అపూర్వ స్పందన వచ్చిందని వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ , వైసీపీ విముక్త మదనపల్లె, వైసీపీ విముక్త రాజంపేట పార్లమెంటు ధ్యేయంగా జనసేన పని చేస్తోందన్నారు. కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు, చంద్రశేఖర, గడ్డం లక్ష్మిపతి,అర్జున, జవిలి మోహన్ కృష్ణ, నాగ,రాజా రెడ్డి, నరేష్,కల్లూరు లక్ష్మినారాయణ, రెడ్డి శేఖర్ రెడ్డి, నవాజ్, జనార్దన్, నాగరాజు, హరిబాబు, నరసింహ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కంకర మిషన్లో పడి కార్మికునికి గాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి: భవన నిర్మాణం పనులు చేస్తున్న సమయంలో కార్మికుని చేయి ప్రమాదవశాత్తు సిమెంటు కంకర మిషన్లో పడి చేయి కట్ అయిన సంఘటన ఆదివారం సాయంత్రం మొలకలచెరువు మండలంలో జరిగింది. ఘటనపై బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బి.కొత్తకోట మండలం, గుమ్మసముద్రం పంచాయతీ వేమిలేటి కోటకు చెందిన ఆ దెబ్బ కొడుకు నామాల రవి 35 భవన నిర్మాణం పనులు చేయడానికి ఆదివారం మొలకలచెరువుకు వెళ్ళాడు. మేస్త్రి శ్రీనివాసులు వద్ద భవన నిర్మాణం పనులు చేస్తుండగా సాయంత్రం పనులు ముగించుకుని క్రస్సర్ మిషన్ ఆపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చేయి మిషన్ లో పెట్టడంతో కట్టయి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని చికిత్స నిమిత్తం హుటా హుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమసికత అనంతరం పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు తిరుపతికి తరలించారు. ఘటనపై మొలకలచెరువు ఎస్ఐ గాయత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దుర్గమ్మా ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆదివారం పాత రాయచోటి కి చెందిన మండ్ల సూరి దుర్గమ్మ గుడి దగ్గరికి ఆహ్వానం మేరకు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాద్ బాబుకి ఘన స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అక్కడ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

చంద్రబాబు భద్రతపై అనుమానాలు : బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జైలులో ప్రాణహాని ఉందని, జైలులో ఆయన భద్రతపై పలు అనుమానాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. ఆదివారం రాజంపేట పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు., ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ తిరుమల క్షేత్రంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావుకు ఆకాశం నుంచి ముప్పు ఉందని తెలిసి రక్షణ కల్పించారని, నేడు చంద్రబాబు విషయంలో ప్రాణహాని ఉందని తెలిసి కూడా ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టలేదని విమర్శించారు.బాబును అంతమొందిస్తామని నేరుగా ఎస్పీ కే లేఖ పంపినా జైలు సూపరిండెండెంట్ ఇది ఫేక్ అని కొట్టివేయడం ఎవరిని మోసం చేయాలని ప్రశ్నించారు. బటన్ కెమెరాతో అనునిత్యం బాబు కదలికలను ఫోటోలు తీసి బయటకు చేరవేస్తున్నారని, జైలుపై డ్రోన్ కెమెరాలు ఎగరవేస్తున్నారని, ఖైదీలకు గంజాయి పొట్లాలు విసురుతున్నారని.. ఆ జైలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉందని, అక్కడ తమ నాయకుడికి రక్షణ ఉండదని తేల్చి చెప్పారు. చంద్రబాబును అంతమొందించేందుకు వేలకోట్లలో సుపారీ తీసుకుని ముంబై నుంచి 750 మంది సిద్ధంగా ఉన్నట్లు హన్స్ ఇండియాలో ప్రచురితమైన సమాచారాన్ని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు.బాబును అరెస్టు చేసి 50 రోజులు దాటినా అధికారులు కోర్టుకు సాక్షాధారాలు సమర్పించలేకున్నారని, అక్ర మ అరెస్టుకు ఇదే నిదర్శనమని తెలిపారు. బాబు అరెస్టును కేంద్ర ప్రభుత్వంపై నెట్టివేసి చేతులు దులుపు కోవాలనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఏసీబీ ఎవరి ఆధీనంలో ఉంటుందో తెలుసుకోలేనంత అమాయక స్థితిలో ప్రజలు లేరన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు.తమ నాయకుడికి ఏదైనా హాని జరిగితే బెంగళూరు, హైదరా బాద్, పులివెందులలోని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గృహాలు కూడా నిలబడలేవని, జగన్ రెడ్డి దేశంలో ఎక్కడా నిలువలేరని హెచ్చరించారు.

దాదా సాహెబ్ చేసిన సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రాయచోటి: దాదా సాహెబ్ చేసిన సేవలు మరువలేనివని ఎంఎల్ఏ శ్రీకాంత్ అన్నారు. రాయచోటి పట్టణంలో ఆదివారం జరిగిన దాదా సాహెబ్ ఖర్మ ఖాండ (లిల్లా)లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దా దాదా సాహెబ్ వైద్యునిగా, రాజకీయంగా, ఉర్దూ అకాడమీ చైర్మన్ గా,మత పెద్దగా పట్టణ ప్రజాలకు విశేష సేవలందించారన్నారు. ఆయన వెంట వైఎస్ఆర్ సీపీ మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ నవరంగ్ నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

అధికమౌతున్న వడ్డీ వ్యాపారుల వేధింపులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో వడ్డి వ్యాపారుల వేదింపులకు తట్టుకోలేక మోహన్ రాజు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడనున్నారు. వ్యాపారం చేసి డబ్బులు కడతాను అని వేడుకొంటున్నా వేదింపులు పెరిగి పోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇస్తావా, చస్తావా అని బెదిరిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. ఐపి పెట్టినా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తలా కొంచం చెల్లిస్తూ వస్తున్నామని భాదితులు మోహన్ రాజు పేర్కొన్నారు. వడ్డి వ్యాపారులే కొంతమంది వచ్చి వ్యాపారం చేసుకుని బాకీ చెల్లించమని చెబుతున్నారు. అందుకోసం వచ్చి మళ్లీ వ్యాపారం ప్రారంభించి అందులో వచ్చే అరకొర అదాయంలో వడ్డి వ్యాపారులకు చెల్లించడానికి సన్నద్ధమయ్యారు.అయిన వేదింపులు పెరిగి పోతున్నాయంటూ విలపిస్తు న్నారు. వేదింపులు ఆపకపోతే వేధించే వారి పేర్లు రాసి నేను నా పిల్లలు అందరం ఆత్మహత్య చేసుకోవడానికి సిద్దమయ్యారు. వేదించే వడ్డి వ్యాపారులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చిన వారిలో మార్పు రాలేదన్నారు. వడ్డి వ్యాపారుల వేదింపులకు తట్టుకోలేక 15 రోజుల క్రితం విపిఆర్ ఖండ్రిక గ్రామ పంచాయతీ పరిధిలోని పందేటివారిపల్లికి చెందిన సత్యనారాయణ రాజు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.వేదించిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి వేదిస్తున్న వడ్డి వ్యాపారుల పై పోలీసులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మోహన్ రాజు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు..

విశాలాంధ్ర -మదనపల్లి: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా ఒకరి పరిస్థితి విషమించింది. ఘటనకు సంబంధించి బి కొత్తకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కనిగల తోపులో కాపురం ఉంటున్న రైతు ముదివేడు జంగన్న (63) భోజనం చేసి రాత్రి పదిన్నర గంటల సమయంలో ఇంటిముందు ఉన్న రోడ్డు పైకి వచ్చాడు. అదే సమయంలో మొలకలచెరువు మండలం బురకాయలకోటకు చెందిన బావాజీ 34, దాదా పీర్ 34 లు సొంత పని మీద మదనపల్లికి బైక్ లో వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా గోళ్ళ తోపులో ఇంటి ముందు రోడ్డుపై నిలబడి ఉన్న రైతు చంగన్నను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి చేరుకున్న చంగన్నతో పాటు ప్రమాదానికి కారణమైన బావాజీ, దాదా పీరులను స్థానికులు 108 వాహనంలో చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ముగ్గురికి మెరుగైన వైద్యం అందించి వారిలో రైతు చెంగన్న పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు వెళ్లాలని సూచించారు. కుటుంబీకులు వెంటనే అతన్ని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

రాష్ట్రంలో అరాచక పాలన

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నదని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డా యని టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఆదివారం గాలివీడు గేటు వద్ద టీడీపీ నాయకుడు రుద్రగోపి నూతనంగా ఏర్పాటు చేసిన మటన్ షాపును ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై అన్యాయంగా అక్రమ కేసులతో జైలుకు పంపి అధికారంలోకి రావడానికి కుట్రలతో పన్నగాలను పన్నుతున్న వైకాపా నాయకులకు 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారాన్నరు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురయ్యారని తద్వారా ప్రజా వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతున్నదని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలందరికీ సమన్యాయం జరిగిందని తెలిపారు. ఈరోజు మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో నే వివిధ రాష్ట్రాల్లో మరియు ప్రపంచంలోని వివిధ దేశాలలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తు నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ వల్ల ,ఆయన అవలంబించిన విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్ కు చెందిన యువత అంతా వివిధ దేశాలలో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తూ సుఖంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రంలో వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేస్తున్నారని టిడిపి నాయకులు గంటా నరహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ లాంటి దుర్మార్గమైన, నియంత పోకడలుగల ప్రజాకంటక ప్రభుత్వాన్ని చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఛాన్స్ అంటూ అధికారం చేజిక్కుంచుకుని తుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని,చివరకు రాజధాని లేని రాష్ట్రంగా నిలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బటన్ నొక్కడమే అభివృద్ధి అనుకుని ప్రజలపై మోయలేని భారం మోపుతూ వారి జీవితాలను అజ్ఞాతపాతంలోకి నెట్టివేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంపై ఉన్నటువంటి వ్యతిరేకతతో ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియ జేస్తున్నారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జగన్ పాలన గాడి తప్పిందని, ప్రజాస్వామ్యదేశంలో పౌరులు, మహిళలకు భద్రతలేకుండా పోతోందన్నారు. ప్రజారంజక పాలనచేయాల్సిన ముఖ్యమంత్రి కులాలు, మతాలను లక్ష్యంగా చేసుకుని ప్రజాకంతకపాలన చేస్తున్నారన్నారు.ప్రతిపక్షపాత్ర పోషిస్తున్న నేతలపై తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తూ నియంతలా.. వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పరిణామం కాదు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారన్నారు. సరైన సమయంలో గుణపాఠం చెబుతారని.. హెచ్చరించారు. పదేపదే మాట తప్పను.. మడమ తిప్పను అనే సీఎం ఇచ్చిన మాట ఎన్నిసార్లు నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. రాజకీయాల్లో పారదర్శకత మీద లెక్చర్లు ఇచ్చే జగన్ కు ఉన్న విశ్వసనీయత ఎంత అని, అధికారంలోకి వచ్చాక ఎన్నిసార్లు మడమ తిప్పారో గుర్తుందా అంటూ గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తధ్యమన్నారు.

బాబు బయటికి రావాలి ఆంధ్ర ప్రజల కష్టాలు తీర్చాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జల దీక్షలో మాజీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వీఎస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలంఖాన్ పల్లి లక్ష్మారెడ్డి మన్మోహన్ రెడ్డిలు అన్నారు. ఆదివారం కడప నగర శివారులోని వాటర్ గండి శివాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం పెన్నా నదిలో వచ్చి జల దీక్ష చేపట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేయబడి 50 రోజులు అయినప్పటికీ ఎటువంటి ఆధారాలు చూపకుండా మా నాయకుని లోపల ఉంచడం చాలా దుర్మార్గం అన్నారు. మా నాయకుడు కడిగిన ముత్యంవలే బయటకు వచ్చి ఆంధ్ర ప్రదేశ్ లోని ఐదు కోట్ల జనాభా కష్టాలు తీర్చాలని తద్వారా ప్రజలకు డబ్బు ఎరచూపి రావాలని మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. ప్రజలు జగన్కు ఈసారి పంగనామాలు పెట్టడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఎంతో మేలు చేయాలనుకున్న బాబు ఇప్పటికే మహాశక్తి రైతులకు సంవత్సరానికి 20వేల చొప్పున అందించేందుకు ప్రణాళిక రూపొందించారన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ అక్రమ అరెస్టుతో అవి తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శంకర్ రెడ్డి 38వ డివిజన్ ఇంచార్జ్ ఆదిల్, మాజీ సర్పంచ్ వెంకటేష్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపిటీసి పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీన్, పల్లె సుధాకర్ రెడ్డి, కొండయపల్లి ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, కొండాయ పల్లె శేషయ్య నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేలకుంట్ల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు బీదోళ్ళస్వర్ణలత, తాటి గిరి నిర్మల, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, రాయల్ కరిముల్లా, 39వ డివిజన్ ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, పుట్లం పల్లె మాజీ ఎంపిటీసీ కుమారుడు మురళీమోహన్, లోహియా నగర్ డాక్టర్ వర కుమార్ ,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏలియా, తెలుగు యువత యువ నాయకుడు సురేష్, బచ్చంపల్లె చెన్నారెడ్డి, బచ్చంపల్లె లక్ష్మి రెడ్డి, భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి , జన్మభూమి కమిటీ మాజీ నెంబర్ జాకీర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబా, తెలుగు యువత నాయకుడు మహమ్మద్, మున్నా, పాత కడప అశోక్ రెడ్డి, రాజన్న యాదవ్ రవిశంకర్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, మురళీ కృష్ణ యాదవ్, శివాలయం గుడి మాజీ చైర్మన్ జి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, ఓబుల్ రెడ్డి, నాజెల్ల దస్తగిరి, ఎం బి అబ్దుల్లా, మనోహర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, టీడీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాలలో జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక మండలంలోని గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో పూర్వపు చిత్తూరు జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పూర్వపు చిత్తూరు జిల్లా లోని అన్ని జూనియర్ కళాశాలలందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-19 విభాగంలో హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు సభాధ్యక్షులుగా వ్యవహరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల వేదికగా జిల్లాస్థాయి జట్టుకు క్రీడాకారుల ఎంపిక పోటీలు జరగడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు బాలురు నుండి ఒక జట్టు, బాలికల నుండి ఒక జట్టును ఎంపిక చేయడం జరిగింది. వీరు కర్నూల్ లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాత చిత్తూరు జిల్లా జట్టు తరపున ఆడతారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. ఈ ఎంపిక పోటీలలో పాత చిత్తూరు జిల్లాలోని 10 జూనియర్ కళాశాలల నుండి 110 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ రామయ్య , స్టేట్ మెంబర్ సురేందర్ రెడ్డి, కోచ్ మెంబర్స్, పీఈటీలు మరియు ఫిజికల్ డైరెక్టర్లు, స్థానిక గ్యారంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాజీ , కళాశా కళాశాల అధ్యాపకులు శేఖర్ , వెంకటరమణ, కొండయ్య, అన్నపూర్ణ,ఫిజికల్ డైరెక్టర్ నరేంద్ర బాబు తదితరులు హాజరయ్యారు.

పూదోటల సాగుపై రైతుల దృష్టి

విశాలాంధ్ర-పులివెందుల: కాలం కలిసిరావడంతో రైతులు పూదోటల సాగుపై దృష్టి సారించారు. ఏ సమయానికి ఆ పంట వేయడం రైతులకు పరిపాటి. ఏడాదిలో అక్టోబరు చివరి వారం లేదా నవంబరు మొదటి వారం నుంచి పూలసాగు చేపడతారు. పూర్తిగా నీటి వసతిపై ఆధారపడి పూలసాగు చేయాల్సి ఉంది. పూల సాగుపై రైతులు ఎన్నో ఆశలు పెంపుకున్నారు. సమయం రావడంతో పూల తోటల పెంపకంపై రైతులు దృష్టి సారించారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పూల సాగు చేపట్టారు. ఆహార ధాన్యాలు, వాణిజ్య, ఉద్యాన పంటలతో పాటు పూల సాగు చేపట్టడం ఈ ప్రాంత రైతులకు అలవాటు. అధిక విస్తీర్ణంలో సాగు చేపట్టకపోయినా ప్రతి రైతు తమకున్న పొలంలో సెంట్ల విస్తీర్ణంలో పూల సాగు చేపడతారు. చామంతి, సన్నజాజి, ముద్ద బంతి, జాజి రకాలతో పాటు కాగితాల పూల సాగు చేపడతారు, నవంబర్ నుంచి మార్చి వరకు పండుగలు, పర్వదినాలు, జాతరలు, తిరునాళ్ల వంటి దైవిక కార్యక్రమాలు రానున్నడంతో పూలకు మంచి గిరాకీ ఉంటుందని రైతులు చెబుతున్నారు, అలాగే కార్తీక మాసంలో అయ్యప్ప, శివమాల వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఈ ప్రాంత ప్రజలు శ్రీకారం చుడతారు., మండల పూజ, పడిమెట్ల పూజ, అంబలి పూజ వంటి కార్యక్రమాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడతారు. ఈ క్రమంలో పూలకు గిరాకి ఉంటుందని తద్వారా తమకు కూడా కాస్త ఆదాయంతో ఊరట లభిస్తుందని రైతులు వెల్లడించారు. ఈ ప్రాంతంలో సాగు చేసిన పూలను స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాలు బెంగుళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. పూలసాగు చేపట్టిన తర్వాత నెల లేదా నెలన్నర వ్యవధి కాగానే పూలసాగు దిగుబడి ప్రారంభమవుతుంది. అదే విధంగా రైతుకు కూడా రాబడి మొదలవుతుంది. ఎన్నో వ్యవప్రయాసాలకు ఓర్చి సాగు చేసి, ఎన్నో ఆశలు నింపుకున్న పూల రైతుకు ప్రకృతి అన్ని విధాలా సహకరించాలని ఆశిద్దాం.

కళ్లకు గంతలు కట్టుకొని టీడీపీ నిరసన

విశాలాంధ్ర-బద్వేల్ : తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు "కళ్ళు తెరిపిద్దాం" కార్యక్రమం సందర్భంగా అదివారం సాయంత్రం సిద్ధవటంరోడ్డు లోని ఫాతిమా మసీద్ కాంప్లెక్స్‌లో కళ్ళకు నల్లరిబ్బనులు కట్టుకొని నిరసన తెలియజేసిన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) టిడిపి సీనియర్ నాయకులు వడ్లపూటి నాగభూషణం,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్, టిడిపి నాయకుడు గంటా వెంకటయ్య యాదవ్, నాగూర్, ఖాసింపీరాలు పాల్గొన్నారు.

జిల్లాలో టిడిపి జెండా రెపరెపలాడాలి..జగన్‌కు చుక్కలు చూపించాలి

ఉత్సాహంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలి

సాధక బాధలు అనుభవించాం ఓటమిని అంగీకరించం

కడప విస్తృతస్థాయి సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాబోవు ఎన్నికల్లో ప్రజలు చుక్కలు చూపిస్తారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని మద్రాస్ రోడ్ లో రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి అధ్యక్షతన, కడప నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైకాపా నేతలు అక్రమ కేసులతో భయపెట్టిన, కార్యకర్తలు బెదరక రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. పార్టీలో పనిచేస్తూ సాధక బాధలు అనుభవించామని, ఓటమిని ఏమాత్రం అంగీకరించ బోనని చెప్పారు. పార్టీలో నిజాయితీగా పని చేసిన వారిని తాను గుర్తుంచుకొని అధికారంలో వారిని మంచి పదవుల్లో రానిస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఈ ప్రభుత్వ తీరును వివరించడంతోపాటు భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా చేకూరే లబ్ధిని ప్రజలకు తెలియపరచాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ కు ప్రజల్లోకి వచ్చే పరిస్థితి లేదని, ఆ పార్టీ నేతల బస్సు యాత్ర కు ప్రజాభిమానం లేక వెలవెల పోతుందని విమర్శించారు. 2014లో వైకాపా అవినాష్ రెడ్డి పై ఎంపీగా పోటీ చేసి ఓటమి చెందిన పార్టీలోనే ఉంటూ పార్టీ గెలుపు కోసం చేస్తున్నానని చెప్పారు. కడప నియోజకవర్గ ఇన్చార్జిగా రెడ్డప్ప గారి మాధవి, రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 25 వేల మెజార్టీతో గెలుస్తుంది అన్నారు. నాపై కూడా ఈ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేస్తుందని, అందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఇప్పటికే టిడిపి అధికారంలోకి వస్తుందని ఈ ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకున్న అధికారులకు భయం పట్టుకుందని అన్నారు రానున్న ఎన్నికల్లో 165 సీట్లు టిడిపి గెలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ మద్యం ద్వారా ఈ ప్రభుత్వం రాబడిని చూసుకుంటుంది తప్ప ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. సంక్షేమ పథకాలకు ఎన్నో నిబంధనలు పెట్టి పింఛన్లు రద్దుచేసి పేదల కడుపు కొట్టడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అన్నింటిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. పండుగ కానుకలు లేవు, అన్నా క్యాంటీన్లు లేవు, దుల్హన్ పథకానికి మంగళం పాడారని ఈ ప్రభుత్వ తీరును తూర్పారబెట్టారు. ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి 20 24 లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజా సమస్యలు ప్రజలు వివరిస్తున్నారని అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని ఆమె చెప్పారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కార్యక్రమాల ద్వారా ఈ ప్రభుత్వ దుర్మార్గాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వైకాపా నియంత పాలనపై పోరాట సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడి టిడిపికి విజయం చేకూర్చాలని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మూడు లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు చంద్రబాబు కల్పిస్తే, అవినీతి జరిగిందని చంద్రబాబును అక్రమ అరెస్టుతో జైల్లో ఉంచడం ఈ ప్రభుత్వ పతనానికి అని వారి హెచ్చరించారు. నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం ఖాయమన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై దేశవ్యాప్తంగా ఈ ప్రభుత్వ తీరుపై వ్యతిరేకతలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. గెలుపు కోసం పోరాటంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవ్వడం సహజమని గ్రహించి కార్యకర్తలు ముందుకు నడవాలని ఆయన అన్నారు .ముందుగా నేతలు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చిన్న చౌక్ వైయస్సార్ కూడలిలో కనులకు గంతలు కట్టుకొని నిజం గెలవాలని, చంద్రబాబు అక్రమ అరెస్టు ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఆటోల స్పీడుకు కళ్లెం పడేనా.!

నగరంలో అతివేగం.. నిర్లక్ష్యం - జల్సాల కోసం కొందరి ప్రవేశం

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వైనం - ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి

విశాలాంధ్ర -రాజంపేట: నిరుద్యోగ యువకులకు ఆటోలు జీవనోపాధి కల్పిస్తున్నాయి. ఆయితే ఈ ముసుగులో కొందరు పేట్రేగిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. జల్సాలు, రౌడీయిజం కోసం ఆటో రంగాన్ని కొందరు ఎంచుకుంటు న్నారు. ఈ కారణంగా నిజాయితీగా కుటుంబ పోష ణ కోసం ఆటోలు నడుపుకునే వారికీ చెడ్డపేరు వస్తోంది. నగర, పట్టణ పరిధిలో తిరిగే ఆటోలు ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తు న్నాయి. ఒక్క రాజంపేట పట్టణంలోనే ఏకంగా కొన్ని వందల పైచిలుకు ఆటోలు ఉన్నాయి. అవసరానికి మించి ఆటోలు ఉండటంతో ఏ సందు చూసినా, ఏ రోడ్డు చూసినా ఆటోల గుంపు కనిపిస్తోంది. ప్రయాణికుల కోసం పోటీ పడుతూ. రోడ్డుకు అడ్డంగా ఆపేస్తున్నారు. వెనుక, ముందు వాహనాలు. వస్తున్నాయా లేదా అని కూడా చూసుకోవడం లేదు. ఈ కారణంగా బైకర్లు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతిరోజు రాజంపేటలో ఇదే పరిస్థితి నెలకొందని చెప్పడంలో సందేహం లేదు.

క్రమశిక్షణ ఏది:

ఆటోల సంఖ్య భారీగా ఉండటంతో వారి మధ్య పోటీ పెరిగింది. ప్రయాణికులు కనబడగానే వారిపైపు దూసుకువెళుతున్నారు. కూడళ్లలో ఆర్టీసీ బస్సు ఆగగానే, నేరుగా డోర్ వద్దకు తీసుకెళ్లి ఆపేస్తున్నారు. దీంతో ప్రయాణికులు దిగేందుకూ అవస్థలు పడుతున్నారు. వచ్చీరాని డ్రైవింగ్‌తో ఎదుటివారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ముగ్గురు ఎక్కాల్సిన ఆటోలో 6 నుంచి 7 మందిని కుక్కుతున్నారు. దీంతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని చెప్పడంలో సందేహం లేదు. ఆటోల్లో లౌడ్ స్పీకర్లు పెట్టుకొని ఇష్టారాజ్యాంగా నడుపుతున్నారు. వీరి కారణంగా ట్రాఫిక్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పోలీసులు తనిఖీలు తూతూ మంత్రంగా చేయడంతో కొందరు ఆకతాయిలు మద్యం సేవించి తూలుతూ ఆటోలు నడుపుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీనికి తోడు కొంతమంది డ్రైవర్లు డ్రస్ కోడ్ పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలామంది వద్ద డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండవని,జల్సాల కోసం 18 ఏళ్లలోపు యువకులు రోడ్లపైకి ఆ టోలతో వస్తున్నారని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. డ్రైవర్ల పక్కనే ఇద్దరు ముగ్గురు ప్రయాణికులని ఎక్కించుకుని వాహనాలు నడుపుతున్నారన్నారు.చట్టాన్ని నిక్కచ్చిగా అమలు చేస్తే ట్రాఫిక్ బాగుపడుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశం తగ్గుతుందని, అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట పడి.. జీవనోపాధి ఎంచుకున్న ఆటోవాలాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. యూనియన్ నాయకులు, రాజకీయ నాయకులు సైతం ఈ దిశగా పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

హడావుడి తనిఖీలే..:

ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే పోలీసులు ఆటోలకు తనిఖీలు చేస్తున్నారని,అవికూడా తూతూ మంత్రంగా జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్ పరిశీలనకే పరిమిత మవుతున్నారని,తనిఖీల సమ యంలో ఆటో డ్రైవర్లు కొందరు యూనియన్ నాయకుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారని సమాచారం.నిరంతరం తనిఖీలు కొనసాగించి కఠిన వైఖరి అవలంభిస్తే తప్ప ఆటో డ్రైవర్ల ఆగడాలకు అడ్డుకట్ట పడే పరిస్థితి లేదని చెప్పడంలో సందేహం లేదు.

ఉద్యోగులను మోసం చేస్తే తగు మూల్యం చెల్లించక తప్పదు

రీజనల్ సమావేశంలో ఎస్టీయు నేతలు హెచ్చరిక



విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని ఎస్టీయు రాష్ట్ర కార్యవర్గసభ్యులు మల్లు రఘునాథరెడ్డి, కె.బాలగంగిరెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ ఆవరణలో రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఎస్టీయు రీజనల్ వార్షిక కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆనాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి అధికారంలోనికి వచ్చిన వెంటనే సకాలంలో పీఆర్సీ,డిఎలు ఇస్తామని, సిపియస్ ను రద్దుచేసి, ఓపియస్‌ను అమలు చేస్తామని చెప్పి, తీరా అధికారం లోకి వచ్చిన వెంటనే మాట తప్పి మడమ తిప్పి ఉద్యోగులను నిట్టనిలువునా మోసం చేసి నట్టేట ముంచే విధంగా ప్రవర్తించడం అన్యాయమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు తమ జీతాలనుండి మినహాయించుకుని పొదుపు చేసుకున్న జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు,ఫైనల్ పేమెంట్లకోసం ధరఖాస్తు చేసుకున్న వారు ఆ చెల్లింపుల కోసం నెలల తరబడి, సంవత్సరకాలంగా కళ్ళు కాయ లు కాసేలా ఎదురు చూస్తూ,ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఓపియస్ ను అమలు చేయకుండా ఉద్యోగుల జీవితాలకు ఏమాత్రం గ్యారెంటీలేని జిపియస్‌ను అమలు చేస్తామని చెప్పడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగంలో తాత్కాలిక నిర్ణయాలతో ప్రయోగశాలగా మార్చి, భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. ఆంగ్లమాధ్యమం అని చెప్పి,ఇపుడు సిబిఎస్ఇ, బైజూస్, టోఫెల్, ఐబిల పేరుతో చేస్తున్న ప్రయోగాలు విద్యారంగంలో తీవ్ర గందరగోళానికి తెరదీస్తున్నాయన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ పాఠశాలలు ఖాళీ అవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ మెప్పుకోసం అమలు చేసిన విలీనప్రక్రియ కారణంగా పేద బడుగు బలహీనవర్గాల పిల్లలు విద్యకు దూరమవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు. తదనంతరం కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండల శాఖలకు నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కలసపాడు, కాశినాయన, బి.కో దూరు, పోరుమామిళ్ల ఎంఇవోలు సునీల్ కుమార్, రత్నస్వామి, మస్తాన్ వలి, నిర్మల, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.రమ ణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు కొండిశెట్టి, కవిత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలరాజు, సంగమేశ్వరరెడ్డి, వాకా చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, చంద్రహాసరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, బద్వేలు రీజనల్ కన్వీనర్ నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, కుళ్లాయప్ప, విజయభాస్కర్, శివారెడ్డి, రాజగోపాల్ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదును దాటుతున్నా పదును ఏదన్నా..

రబీ సాగుపై నీలినీడలు- ప్రశ్నార్థకంగా పప్పుశనగ

విశాలాంధ్ర-పులివెందుల: అదును దాటుతున్నా పదునులేకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. రబీ సీజన్లో సాగించే పంటలపై నీటినీడలు కమ్ముకున్నాయి. దీంతో ప్రధాన పంటగా సాగు చేసే పప్పుశనగ సాగు ప్రశ్నార్థంగా మారింది. ఈశాన్య రుతుపవనాలు కూడా కరుణించకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రబీ సీజన్ రానే వచ్చింది, సమయం సందర్భం కూడా ఆసన్నమైంది. ఈ క్రమంలో రబీ సీజన్‌పైనే రైతులు ఆశలు నింపుకున్నారు. ఈ సీజన్లో ప్రధాన పంటగా పప్పుశనగ సాగు చేయనున్నారు. ఓ పదును వాన వస్తే చాలు విత్తుకు కూడా అన్నదాతలు సిద్ధంగా ఉన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ప్రకృతి అనుకూలించకపోవడంతో అటు వేరుశనగ ఇటు పత్తి పంటలు రైతులకు నష్టాలను తెచ్చిపెట్టాయి. అరకొరగా సాగు చేసిన వేరుశనగ పంటకు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పైరు బొందు వరకే పరిమితమైంది. ఇక పత్తి పంట కూడా ఏపుగా పెరిగిన తర్వాత ప్రకృతి ప్రతికూలించడం అలాగే ఎరనక్క తెగులు సోకవడంతో నష్టాలు వచ్చాయని సాగు రైతులు చెబుతున్నారు. ఎక్కువ శాతం మంది రైతులు పప్పుశనగపైనే మొగ్గు చూపుతున్నారు. పులివెందుల నియోజకవర్గంలో సుమారు 60 నుంచి70శాతం వరకు పప్పుశనగ సాగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. గతంలో వర్షాధారంపై ఆధారపడి శనగ పంటను సాగు చేసిన రైతులు ప్రస్తుతం సాగునీటిపై ఆధారపడ్డారు. కృష్ణాజలాలు కూడా అందుబాటులో ఉండటంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉన్నట్లు రైతులు సూచన ప్రాయంగా వెల్లడించారు. ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని పప్పుశనగ సాగించే రైతులకు 40శాతం రాయితీపై విత్తన శనగలు అందిస్తోంది. ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ, పత్తి వల్ల దెబ్బతిన్న రైతులకు 80శాతం రాయితీపై విత్తన శనగలు, 50శాతం రాయితీపై ఎరువులు అందిస్తే రైతుకు కాస్త ఊరట కలుగుతుంది. ఆ దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్‌ఆర్గనైజేషన్‌ఆధ్వర్యంలోఅవార్డులకుఆహ్వానం

సంస్థ ఫౌండర్, అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ

విశాలాంధ్ర-పీలేరు: అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్, హైదరాబాదు వారిచే ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 92వ జయంతి మహోత్సవ సందర్భంగా అవార్డులకు ఆహ్వానం జరుగుతుందని సంస్థ ఫౌండర్, అధ్యక్షురాలు డాక్టర్ ఎస్, సరోజనమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని ప్రతి రంగంలో నిత్యం అనేకమంది నిస్వార్థమైన సేవలు అందిస్తూనే ఉన్నారు. అలాంటి వారిని గుర్తించి ఘనంగా సత్కరించుకోవాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ, హైదరాబాదు ప్రధాన లక్ష్యమని సంస్థ ఫౌండర్, అధ్యక్షురాలు డా? ఎస్, సరోజనమ్మ తెలిపారు. వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతులు గడించిన ప్రముఖుల పేర్లతో విశిష్టమైన వ్యక్తులను గుర్తించి ఘనంగా సత్కరించుకోవడమే సంస్థ యొక్క ఉద్దేశమని పేర్కొన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి డాఌ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 92వ జయంతిని పురస్కరించుకొని జీవనసాఫల్య అవార్డులను, సోషియల్ సర్వీస్, ఎస్.జి.ఓ, పారిశ్రామికవేత్తలు, సంఘ సంస్కర్తలు, నాటక రంగం, రచయితలు, దీని ప్రముఖులు, టెక్నీషియన్లు, జానపద కళాకారులు, డాక్టర్లు, విద్య, వైద్య, న్యాయవాద, సాంస్కృతిక, ప్రైవేటు, ప్రభుత్వరంగంలో వున్న వారందరు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. కావున పై వారందరు అవార్డులకుగాను రేపు నెల 10 వ తేదీ లోపు తమ పూర్తి వివరాలతో దరఖాస్తులు మొబైల్ నెం.63029 08528 మరియు 97053 13061కు వాట్సప్ ద్వారా పంపవలసినదిగా ఒక ప్రకటనలో కోరారు. అవార్డులకు ఎంపికైనవారికి ఆఫీసర్స్ క్లబ్, ఎస్.వి. జూనియర్ కాలేజి గేటు దగ్గర, తిరుపతి నందు నవంబర్ 15 వ తేదీన ఉ? 11 గంఌలకు అవార్డులు ప్రధానం చేయబడునని తెలియజేశారు.

చంద్రబాబు అరెస్టు సమంజసం కాదు



విశాలాంధ్ర- బద్వేల్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సమంజసం కాదని ఇది రాజకీయ కుట్రేనని బద్వేల్ పట్టణ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ అభిప్రాయపడ్డారు. మిత్తికాయల రమణ విశాలాంధ్ర విలేఖరితో చరవాణిలో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇటువంటి చౌకబారు రాజకీయాలు ఎన్నడు జరగలేదని ఉమ్మడి రాష్ట్రంలో గాని నవ్యాంధ్ర రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు చేసిన వ్యక్తికి ఇటువంటి దుస్థితి కల్పించడం హేమమైన చర్య అన్నారు. చంద్రబాబు నాయుడు త్వరలో నిర్దోషిగా బయటకు రావడం తధ్యమన్నారు. బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తనయుడు రుతీష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలుపరిచే సంక్షేమ పథకాలు కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నామన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురువేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 33 వార్డ్ కౌన్సిలర్ సునీత యాదవ్, మిత్తికాయల ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల వినూత్న నిరసన

విశాలాంధ్ర-అట్లూరు: నారా చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్‌ను నిరసిస్తూ ఆదివారం టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వారి తనయుడు రితీష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు సుధ (కొండూరు సర్పంచ్), అట్లూరు మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్-కడప ప్రధాన రహదారి రెడ్డిపల్లె వైశ్రాయ్ వాటర్‌ప్లాంటు మెయిన్‌రోడ్డు వద్ద వినూత్న నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కళ్లు తెరిపిద్దాం అనే కార్యక్రమం కళ్లకు గంతలు కట్టుకొని చంద్రబాబుకు మద్దతుగా గట్టిగా అరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వ ర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి రుషికేశవ, తెలుగు యువత అధ్యక్షుడు బోవిళ్ల జయకృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, బోవిళ్ల నరసారెడ్డి,పాటూరు చిలిపి కృష్ణారెడ్డి, పాటూరు రాధాకృష్ణారెడ్డి, అరవ రామసుబ్బారెడ్డి, చిన్న రామసుబ్బారెడ్డి, ముత్తుకూరు శ్రీను, మస్తాన్, వెంకటసుబ్బయ్య, సంజీవ్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.